# సాహిత్య సురభి

## రాచకొండ రచనాపురస్కార సమితి

సంయుక్త ఆధ్వర్యంలో

# రాచకొండ రచనా పురస్కారం

## 2009

బిల్డర్స్ అసోసియేషన్ హాల్ – 4వ అంతస్తు
మంగళగిరి ఛాంబర్స్ – టైకూన్ హోటల్ పైన – విఐపి రోడ్
(ఆశీల్ మెట్ట – సిరిపురం జంక్షన్ మధ్య) – విశాఖపట్నం

**తేది : 2 ఆగస్టు 2009 : ఆదివారం**

**సమయం : ఠంఛనుగా సా|| 6.00 నుండి 8.30 వరకు**

| | | |
|---|---|---|
| అధ్యక్షులు | : | శ్రీ కాళీపట్నం రామారావు |
| ముఖ్యోపన్యాసకులు | : | శ్రీ వృద్ధుల కళ్యాణ రామారావు |
| పురస్కార గ్రహీత | : | శ్రీ యం.రామకోటి |
| సభానిర్వహణ | : | శ్రీ విశ్వనాథ రమేష్ |
| జమాఖర్చులు | : | శ్రీ కవన శర్మ |
| సమన్వయకర్త | : | శ్రీ విశ్వనాథ నాగేశ్వరరావు (98481 98291) |

**అందరూ ఆహ్వానితులే!**

రచన ఇంటింటిపత్రిక

సంపుటి : 9
సంచిక : 4
జూలై : 2009

200

పేజీలు : 100
వెల : రూ. 25/-

ముఖచిత్రం : **డా. యల్లాప్రగడ సుబ్బారావు**   చిత్రకారుడు : **ఎన్.శంకరనారాయణ** (చెన్నయ్)

చిరునామా : 1-9-286/2/P, విద్యానగర్ (రాంనగర్ గుండు దగ్గర), హైదరాబాద్ - 500 044.
ఫోన్ : (ఆ) : 040 - 2707 1500 :: (ఇ) : 040 - 2707 7599
*email : rachanapatrika@hotmail.com, rachanapatrika@gmail.com   www.rachana.net*

**సంపాదకీయం..... 5**

## కథలు

అనగనగా ఒక మంచి కథ ;: శకటిక
-యం. రామకోటి 30

గమ్యంలేని ప్రయాణాలు
- నిర్మలాదిత్య 47

గ్రక్కున విడువంగవలయు...
- రామలింగశర్మ దంతుర్తి 52

మార్పు - ది ఛేంజ్ - లత కందికొండ 56

అయిదో గోడ - కల్పన రెంటాల 46

కథాపీఠం కథ :: ఒడ్డున పడ్డ చేప
- మ. రుక్మిణీ గోపాల్ 72

కథాప్రహేళిక కథ :: క్షౌద్రమేహం
- ఎలక్ట్రాన్ 78

కథాపీఠం కథ :: మృగతృష్ణ
- మల్లారెడ్డి మురళీ మోహన్ 83

## శీర్షికలు

ఉత్తర రచన 6

పజిలింగ్ పజిల్ – 200
నిర్వహణ : డా॥ ఎన్. సురేంద్ర 8

సాహితీ వైద్యం – వసుంధర 39

రచనాసమీక్ష – వసుంధర 93

## సీరియల్ రచనలు

మహాద్భుత మందుల మాంత్రికుడు
*- కవన శర్మ* 12

రాధాకళ్యాణం *- అల్లాడ స్నేహలత* 86

అమెరికామెడీ కబుర్లు *- వంగూరి చిట్టెన్ రాజు* 95

## అక్కడక్కడక్కడా

కార్టూన్లు

**వచ్చే సంచికలో కథకులు.....**

**బలభద్రపాత్రుని రమణి; మంథా భానుమతి;**
**చేగొండి రామజోగయ్య తదితరులు.....**

The Views, Opinions expressed and Statements made by the Writers, Authors and Readers need not necessarily be those of the Editor and Management of Rachana Entinti Patrika.
All disputes will come under the exclusive jurisdiction of respective Courts and Forums situated in Hyderabad City only.

**సలహాదార్లు**

కాళీపట్నం రామారావు
కవన శర్మ
అత్తలూరి నరసింహారావు
వసుంధర
కోడూరి శ్రీరామమూర్తి
కేతు విశ్వనాథరెడ్డి
డా. ఎన్. సురేంద్ర
వై. రాంబాబు & శాయి
డా. డి.వి.ఆర్. పూషా





**మార్కెటింగ్**

పి.ఆర్. మార్కెటింగ్
1-2-559/సి, మొదటి అంతస్థు,
నల్లకుంట, హైదరాబాద్-44
ఫోన్ : 040 - 2761 2041

*సంపాదకుడు*
వై.వి.యస్.ఆర్.యస్.తల్పశాయి

*అసోసియేట్ ఎడిటర్*
'హంసలేఖ'


*The Only Magazine Administered by Writers*

# జాతస్య మరణం ధృవం!

## కానీ......

మరణం సహజం కానప్పుడు మానవుడు హైరాన పడతాడు. రోజులు, నెలలు, సంవత్సరాల తరబడి తీసుకుని తీసుకుని మరణిస్తాడు. అందుకు అనేకానేక కారణాలుంటాయి. అందులో ముఖ్యమైనది అంతుబట్టని రోగాల బారిన పడడం. ఒక శతాబ్దం క్రితం అలాంటి రోగాలు కొన్ని మానవాళిని కుదిపి కుదిపి అకాల మరణాలకి త్రోవ చూపేయి.

ప్రపంచం అలాంటి దిక్కుతోచని పరిస్థితుల్లో ఉన్నప్పుడు ఒక తటిల్లత తళుక్కున మెరిసింది. అదే మానవ రూపం సంతరించుకుని మానవాళికి ఎనలేని సేవ చేసింది. ఆ రూపమే డాక్టర్. యల్లాప్రగడ సుబ్బారావు. మన దేశంలో – మన తెలుగు గడ్డ మీద జన్మించి, చదువుకుని అమెరికాలో జాజ్వలమానంగా వెలిగింది. నిస్వార్థంతో పేరుప్రఖ్యాతులకు, పురస్కారాలకు, గుర్తింపులకు ఆశించకుండా తన కిష్టమైన మార్గంలో మానవుల అకాల మరణాలకు దోహదంచేసే అనేక రోగాలకు మందులు కనుక్కున్నది డాక్టర్. యల్లాప్రగడ సుబ్బారావుగారు. జ్ఞానానికి సంబంధించిన ఎన్నో విషయాలు, రోగ నివారణ మందులు కనుగొనడంలో ముఖ్యపాత్ర వహించారు. ఎవరు చేశారన్నది కాకుండా, ఏం సాధించామన్నదానిమీద దృష్టి పెట్టి తద్వారా లభించిన ఖ్యాతిని తన గురువుతోనూ, జట్టులోని మిగతా వారితోనూ పంచుకున్న వితరణశీలి. అవమానమన్న మాటే తలపెట్టనివాడు. 'అలుపెరుగని అల్లోపతి ధన్వంతరి', 'అభినవ ధన్వంతరి', 'అమెరికాలో సుబ్బారావు పెకలించిన సంజీవి పర్వతం' లాంటి విశేషణాలకి సరిగ్గా దర్పణం పట్టే వ్యక్తిత్వం మూర్తీభవించిన మహామనీషి డాక్టర్. యల్లాప్రగడ సుబ్బారావుగారు.

మనందరం అనునిత్యం వాడే చాలా మందుల ఆవిష్కర్త డాక్టర్.యల్లాప్రగడ సుబ్బారావు గారే!వాటిలో కొన్నింటి వివరాలను తరువాతి పేజీలో ఇస్తున్నాం.

ప్రపంచ మానవాళి మనుగడకు విశేష సేవలందించిన డాక్టర్.యల్లాప్రగడ సుబ్బారావుగారి జీవిత చరిత్రని తెలుగువారందరికీ అందించగలిగే మగద్భాగ్యం 'రచన'కు లభించడం మా సుకృతం!

శాయి

**200**

ఈ పత్రిక మీది! మీఅభిరుచుల మేరకు పత్రికను రూపొందించడం మా వంతు!! అభిమానించి ఆదరించడం మీ వంతు!!!

# శకటిక

రథాలు తిరిగేయి. తను ముచ్చటపడి సృష్టించిన లోకం ఎలా ఉందో చూదామని గుడి నుండి సంచారానికి బయలుదేరిన జగన్నాథుడి రథం పీర్ల కోనేరుకి ఆవల గుజ్జన గూళ్లకి చేరుకుంది.

"తోయ్యావాయన్నా!...మరో సెయ్యెయ్యి...ఎండ సిరసిర లాడతంది. ఎన్ను మాడిపోతంది" – తోస్తున్న నాగన్న వేపు మొండి చేతులెత్తి తొందర పెట్టాడు నేల బండి మీద కూర్చున్న జగ్గడు.

"గుమ్మటంనాగ కూకున్నవు...నీకేటి అలుపా సొలుపా? ...సెప్పేస్తవు...తోస్తన్నవా? ఎండ జుమాలుమని...పేనం సాలొస్తంది" – ఈసడించి బండి రోడ్డు వారకి తోసి ఈ రోజు ముష్టి ఎంత పోగైందా అని మొలలో చిల్లరి తీసి లెక్క పెట్టుకుంటు న్నాడు నాగన్న.

"ఇసిగెందికిలె, అన్నా!...సెరువు గట్టుకాడికెల్లి లెక్క సూసు కుందారిలే...పొదుపుబాబొచ్చి ఎలిపోనాడంటే ఇయ్యాలా...దుప్పే మనకీ...పద పద" అన్నాడు జగ్గడు కళ్ల ముందు మొండిచెయ్యి అడ్డం పెట్టుకుని గట్టు వేపు చూస్తూ.

చచ్చుపీనుగలూ, బిచ్చగాళ్ళూ ఎండ ముదిరిందాకా ఊళ్లో అడుక్కుని, కోనేటి గట్టు చేరుకుని చెట్టు నీడ కోసం కుమ్ములాడుకు పోతుంటారు. ఆ పూట పోగైన డబ్బులు అన్నం పెడతాయా, పెట్టవా అని దిగాలుపడి లెక్కలు పెట్టుకుంటుంటారు.

బండి నడుస్తూంది. పన్నెండు కాబోతోందని పడవల కంపెనీ బూరా బాకా ఊదింది. కోనేటి గట్టు కనుచూపు మేరలోకి వచ్చేసింది.

❖ ❖ ❖

పీర్ల కోనేరు ఊరికి నడిబొడ్డులో ఉంది. రోజు రోజూ తాపీగా గట్టు మందం పెంచుకుంటూ చెరువులోకి చొచ్చుకుపోతోంది– మోతుబరుల కార్ఖానా, ఆ దేశ సౌభాగ్యం మీద ఈగేనా వాలకుండా వెయ్యి కళ్లతో కాపలా కాస్తూంది – పోలీసుల తాలింఖానా, అందాల మయసభలా అందరి సదుపాయం కోసం విస్తరిస్తూంది. మరోవేపు – కలవాళ్లు కల్పించిన మాయాబజారు, చెరువులో చేపలు తిరగబడకుండా మరోవేపు గేలాలు వేసి పహరాకాస్తూంది– చేపపిల్లల పెంపకం కేంద్రం.

యం.రామకోటి

గట్టు దిగువ చెరువులో చేపలూ, గట్టువార పేవ్‌మెంటు మీద తాడూ బొంగరం లేని, దిక్కూ మొక్కులేని ఒడ్డున పడ్డ చేపలూ ఊపిరాడక గిలగిల తన్నుకుంటున్నాయి.

బికార్లూ, పకీర్లూ అవిటీ అవుకూ, కుంటీ గుడ్డీ, కుష్టూ, కునికుష్ఠూ – అందరూ అక్కడే కాపరం. నడివీథిలో గోడవార గోనెపరదాలు దించుకుని పురుళ్లూ, పుణ్యాలూ ఆ పేవ్‌మెంటు మీదనే. స్నానాలూ, పానాలూ, జోలలూ, గోలలూ అక్కడే. చిలక జోస్యాలూ అక్కడే. చిలకతో సరసాలూ, విరసాలూ అక్కడే. అది రెక్కలొచ్చి తుర్రుమంటే ఏడుపులూ, పెడబొబ్బలూ అక్కడే. ప్రణయాలూ, ప్రళయాలూ, కుయుక్తులూ, కుతంత్రాలూ, చీకూ చింతా, బతుకూ చిదుకూ అంతా.... అన్నీ అక్కడే, అక్కడే!

గుడి దగ్గర దొరికిన అరటిపళ్లు ఒకటీ ఒకటీ బండీ తోస్తూ డబ్బులు మింగే బొమ్మలాగ కళ్ళు మిటకరిస్తూ దిగమింగుతున్నాడు నాగన్న. కోనేటి గట్టు దగ్గరైంది. పన్నెండు కొట్టేరర్రో అని ఓడరేవు సైరను మూడు నాలుగు నిమిషాలు గుక్కతిప్పుకోకుండా మరీ రాగాలు పెట్టింది. నడివీధి సంసారాలు తుళ్లిపడి లేచి కుండా మండా పట్టుకుని అన్నం కరుడు కోసం ఆవురావురుమంటూ చెరువు గట్టు మీద చెట్టు నీడ చేరుకుంటున్నాయి.

"నాకో పండెట్టన్నా!" అన్నాడు బండి మీద జగ్గడు నాగన్న వేపు తలెత్తి చూసి.

"ఎన్ని దొరికినాయనీ ఎట్టీడానికీ?...ఎడతాలే... పేనం గిలగిలలాడిపోతంది" అని ఆఖరి పండు గటుక్కున మింగేసి తొక్క మొహాన కొట్టాడు నాగన్న.

"ఓర్నీ అన్నేయిం కాలిపోనూ!...తొక్కా ఎడతావూ?...నన్ను సూసేకదంటయ్యా...ఎపురేదడీసినా?"

"ఆఁ...ఆఁ...నిన్ను సూసే" అని చెరువు గట్టు వేపు చూసి మొల తడుముకున్నాడు నాగన్న.

గణగణ మంటూ గంటల మోత దగ్గరైంది. అరికాళ్ల దాకా కాషాయి బట్టలు వేసుకుని, విభూతి రేఖలు దిద్దుకుని, మెడలో రుద్రాక్షలు సద్దుకుంటూ, నడినెత్తిమీద పొద్దులా తళతళలాడే కాశీ కావిడి భుజం మీద స్వయంగా మోసుకుంటూ, అన్నం పోగులతో నిండుగా, బరువుగా దిక్కులేని వాళ్ళకు పెద్దదిక్కులా చెరువు గట్టు మీద ప్రత్యక్షమయ్యేడు సాధువు బాబు.

"ఆఁ...ఆఁ...నిన్ను సూసేనయ్యా...ఎప్పుడూ నీ గోలే...మా కడుపులు మాడిపోతున్నా...నీకు సీవఁ కుట్టినట్టుండదు" అని కసురుకుని రోడ్డు మీద బండిని అడ్డదిడ్డంగా తోసిపారేసి సాధువు బాబు దగ్గిరికి పరుగెత్తిపోయాడు నాగన్న.

నోట మాట రాక బండి మీద కూలబడి పోయాడు జగ్గడు.

*(మిగతా భాగం పత్రికలో చదవండి)*

*వంగూరి ఫౌండేషన్ ఆఫ్ అమెరికా వారి 14వ ఉగాది (2009) కథల పోటీలో బహుమతి (US $116) పొందిన కథ*

# మార్పు-ది-ఛేంజ్

అనకాపల్లిలో పుట్టి పెరిగిన అమలని అర్ధరాత్రి నిద్రలేపి 'నీ జీవిత ధ్యేయం ఏమిట?" అని ఎవరైనా అడిగితే కళ్లు తెరవకుండానే ఠపీమని – 'అమెరికా వెళ్లడం' అంటుంది.

చిన్నప్పుడే తల్లిదండ్రులు పోవడంతో అన్నా వదినల దగ్గర ఎంతో గారంగా పెరిగిన అమల ఒకరోజు అన్నగారితో –

'అన్నయ్యా మీరేదో నాకు పెళ్లి సంబంధాలు చూసి తాపత్రయపడుతున్నట్లున్నారు. అంత్య నిష్టూరం కంటే ఆది నిష్ఠూరం మేలని ఇప్పుడే చెప్పేస్తున్నాను నేను అమెరికా పెళ్లికొడుకునే చేసుకుంటాను కాబట్టి నాకు అమెరికా సంబంధమే చూడు' అని – సిగ్గు లేకుండా కాకపోయినా – సిగ్గు విడిచి నిక్కచ్చిగా చెప్పింది.

'ఏముందే అమెరికాలో? అక్కడి వాళ్లే ఇక్కడికి తిరిగొస్తున్నారు. అయినా 20 ఏళ్ల క్రితం అమెరికా వెళ్లడం అంటే ఏమైనా గొప్పేమోగానీ ఈ రోజు మన ఊళ్లో కూడా సందుకొకరున్నారక్కడ' అన్నాడు అమల అన్నయ్య ప్రభాకర్.

'అదే – మన సందులోంచి ఎవరూ లేరనే నేను వెళ్దామనుకుంటున్నాను'

'హవ్వ! కలికాలం ఎంత సిగ్గు లేకుండా చెప్తోందో' – ఆ ఆడగొంతు అమల వదిన అపర్ణది.

'సిగ్గుపడుత్తా కూర్చుని మీరు చెప్పినవాడిచేత మెళ్లో తాళి కట్టించుకోవడానికి నేను మామూలు ఆడదాన్ని కాదు మరి – నీ పెంపకంలో పెరిగి – స్వతంత్ర భావాలు నేర్చుకున్న వీరనారీ శిరోమణిని' అంది అమల.

'చూశావా నీవు నేర్పిన విద్యయే నీరజాక్షీ అని అది వీర లెవల్‌లో ఈనాడు మాట్లాడ్తోందంటే దాన్ని అతిగారం చేసి నెత్తినెక్కించు కోబట్టే కదా' – పెళ్లాన్ని కసిరేడు ప్రభాకర్.

'నాకేం తెలుసు, ఇలా తయారౌతుందనీ? తల్లిలేని పిల్ల కదా కన్నతల్లి లోటు తీర్చలేకపోయినా – సవతి తల్లి అన్న పేరు తెచ్చుకోకూడదనీ వదిననైనా...'

అపర్ణ మాటలు పూర్తి కానివ్వలేదు అమల.

'నీ మాటలకి అడ్డం వస్తున్నందుకు నన్ను క్షమించు వదినా' అంటూ నాటక ఫక్కీలో అని, 'అదెవరో అన్నట్లు అమ్మ శబ్దంలో 'అ' నాన్న శబ్దంలో 'న్న' కలిపి 'అన్న' అయినట్లు మీరిద్దరూ నన్ను అమ్మా నాన్నల కొరత లేకుండా చాలా బాగా పెంచేరని దేశ విదేశాలలో ప్రచారం చేసి వీలైతే అరుదైన 'అన్నా వదినలు'గా మిమ్మల్ని గిన్నీస్ బుక్‌లోకి ఎక్కించడానికి ట్రై చేస్తాను గానీ – దాని కోసమైనా నాకు అమెరికా మొగుడిని తేరూ ప్లీజ్....' అంటున్న అమల మాటలకి 'పోస్ట్' అన్న కేకతో బ్రేక్ పడింది.

గుమ్మం దగ్గరకెళ్లి పోస్ట్‌మాన్ చేతినుండి ఉత్తరాన్ని అందుకున్న అమల, 'అన్నయ్యా ఇది నీకే – ఎవరో మూర్తిగారట – హైదరాబాదు నుంచి' అంటూ కవరు ప్రభాకర్ చేతికిచ్చింది.

'ఈ మూర్తి ఎవరబ్బా' అనుకుంటూ కవర్ ఓపెన్ చేసేడు ప్రభాకర్ – లోపల ఉత్తరం, ఒక బయోడేటా – దానితోపాటు ఒక ఫోటోని కూడా చూసిన ప్రభాకర్ ఆసక్తితో ఉత్తరాన్ని పైకే చదవడం మొదలెట్టేడు.

'ప్రభాకర్‌గారికి,

ఇక్కడ మ్యారేజ్ బ్యూరోలో మీ చెల్లెలు అమలు ఫోటో, ఇతర వివరాలు చూడడం జరిగింది. అవి మాకు నచ్చేయి. జాతకాలు కూడా కలవడంతో ఫోటోని అమెరికాలో ఉన్న మా అబ్బాయి మాధవ్‌కి పంపేము. మా అబ్బాయి జాతకంతో పాటు తక్కిన వివరాలూ, ఫోటో ఈ ఉత్తరంతోపాటు జతపరుస్తున్నాను. మీకు నచ్చి మాకు ఫోన్ చేస్తే వచ్చేవారం మా అబ్బాయి అమెరికా నుండి వస్తున్నాడు. మీ వీలునుబట్టి వచ్చి మిమ్మల్ని కలవాలని అనుకుంటున్నాము. ఈ క్రింద మా అడ్రస్, ఫోన్ నెంబరు ఇస్తున్నాను.

ఇట్లు,

*(మిగతా భాగం పత్రికలో చదవండి)*

లత కందికొండ

*వంగూరి ఫౌండేషన్ ఆఫ్ అమెరికా వారి 14వ ఉగాది (2009) కథల పోటీలో బహుమతి (US $116) పొందిన కథ*

# అయిదో గోడ

**కల్పన రెంటాల**

‘**అ**మ్మా! పేపర్లో ఏమిటిదంతా? నీకేమైనా పిచ్చిపట్టిందా? మాటమాత్రమైనా ఇలా చేస్తున్నట్టు నాతో అననే లేదు’ ఆర్తి గట్టిగా అరుస్తూ హాల్లోకి వచ్చి చేతిలో వున్న పేపర్ సోఫా మీదకు గిరాటేసింది.

కోపంతో ఎరుపెక్కిన ఆర్తి వంక నింపాదిగా ఏ మాత్రం తొణక్కుండా ఇదంతా ఏదో ఒకరోజు జరుగుతుందని తాను ఊహించిందేనన్నట్టు చూసింది శారద.

‘ఆర్తీ! ఏమిటా అరుపు? ఏమైందిప్పుడు?’ – ఆర్తి రియాక్షన్ ఎందుకో తెలిసి కూడా తనకేమీ తెలియ నట్టు.

‘ఏమైందా?’ అంటూ తల్లిని పరికించి చూసింది ఆర్తి.

వంగపండు రంగు గద్వాల చీర. చిన్న జరీ అంచు. చెవులకు ముత్యాల దుద్దులు. మెడలో సన్నటి గొలుసు. రెండు కళ్ల మధ్య చిన్న దోసగింజ ఆకారంలో ఎర్రటి బొట్టు బిళ్ల. కళ్లకు కాటుక. తలంటిపోసుకుని వదులుగా అల్లుకున్న జడ. అక్కడక్కడా తెల్లటి వెంట్రుకలు. వెండితీగల్లా మెరుస్తూ. కళ్ల కింద మాత్రం కాస్త నల్లటి చారలు. అయినా ఆ మొహంలో ఆత్మవిశ్వాసం తాలూకు కాంతి ఏదో కన్పిస్తూ కొత్త అందాన్ని ఇస్తోంది.

చదువుతున్న పుస్తకం పక్కన పెడుతూ కళ్లజోడు తీసి తుడుచుకుంటూ మాట్లాడుతోంది శారద. ఆమె కట్టూ బొట్టూ కానీ. ఆమె ప్రవర్తన కానీ ఎక్కడా ఇటీవల ఆమె జీవితంలో జరిగిన ఓ ముఖ్య సంఘటనను సూచించే విధంగా లేదు.

శారద హుందాగానే వున్నా ఆర్తిలో తల్లి పట్ల ఏదో తెలియని వ్యతిరేక భావం కలిగింది.

‘ఏం తెలియనట్లు మాట్లాడ్తావేం టమ్మా. ఈ ప్రకటనేంటి? నాన్న పోయి నిండా మూణ్ణెల్లు కాలేదు. ఇప్పుడు నీకు పెళ్లా? ఇంత వెంటనే పెళ్ళి చేసుకోవడం నీకు సిగ్గనిపించలేదా? ఇన్నేళ్ల మీ కాపురం తర్వాత మా నాన్నకు నువ్విచ్చిన గౌరవం ఇదన్నమాట!’ కోపం, వెటకారం ధ్వనింప చేస్తూ నిగ్గదీసింది ఆర్తి.

‘చూడు ఆర్తి. నేను చేసినది నీకు నచ్చకపోతే అది నీ ఇష్టం. కానీ అమ్మతో ఇలాగేనా మాట్లాడాల్సింది?’

‘భర్త పోగానే తగుదునమ్మా అంటూ పెళ్ళికి సిద్ధమవటం ఏ పద్ధతేమిటి? నేను చచ్చాననుకున్నావా? మాట మాత్రం నాకు చెప్పాలనిపించలేదా? అడ్రస్, ఫోన్ నెంబర్‌తో సహా పేపర్లో వేశావు కదా. ఈపాటికి ఈ విషయం మనవాళ్లందరికీ తెలిసే వుంటుంది. రేపటి నుంచి నేను బైటకెళితే వాళ్లడిగే ప్రశ్నలకు నేనేం సమాధానం చెప్పాలో?’

ఆర్తి మాటల ప్రవాహానికి ఆప మన్నట్టు చేత్తో సైగ చేసింది శారద.

‘ఇందులో సిగ్గుపడటానికేముంది? అంత పరువుతక్కువపని నేనేమి చేయలేదే? నీకెందుకు చెప్పలేదంటావా? అన్నీ నిర్ణయ మైతే చెప్పచ్చులే అనుకున్నాను’ అన్నది శారద.

“నీకీ వయసులో ఇప్పుడు నాన్న పోగానే వెంటనే పెళ్ళి కావాల్సి వచ్చిందా? అంత కోరికలతో కాలిపోతున్నావా?’ అనాలని కాకపోయినా ఇందాకట్నించి అణచిపెట్టుకున్న మాట లోపల్నుంచి బైటకొచ్చేసింది ఆర్తికి.

అప్రయత్నంగానే ఆర్తిని చెంపదెబ్బ కొట్టింది శారద. చెంపదెబ్బ తిన్నది ఆర్తినే అయినా మానసికంగా దెబ్బ తన్న శారద కళ్ళల్లో నీళ్లు. అయినవాళ్లందరి వ్యతిరేకత ఊహించినదే అయినా కూతురి నోటి వెంట ఆ మాట వినాల్సిరావటాన్ని ఆమె తట్టుకో లేకపోయింది.

‘చూడు ఆర్తి నేను పనిమీద బైటకెళు తున్నాను. తిరిగొచ్చాక మాట్లాడుకుందాం’ – చెప్పులేసుకొని బైటకు వెళ్లిపోయింది శారద.

తెల్లబోయి చూస్తుండిపోయిన ఆర్తికి పక్కన పడేసిన పేపర్ తనను వెక్కిరిస్తున్నట్ట నిపించింది.

నమ్మలేనట్టు తల్లి ఇచ్చిన ప్రకటనను మరోసారి చదివింది. అది అచ్చయి రెండు నెలలైందని దానిమీదున్న తారీఖుని చేస్తే తెలుస్తోంది. అంటే నాన్న పోయిన నెలకే అమ్మ ఈ పని చేసిందన్నమాట.

***‘తోడు కావాలి’***

*పెళ్లి లాంటి ఫార్మలిటీస్ లేకుండా కలిసి జీవితం పంచుకోవటానికి. నెల రోజుల క్రితం భర్త చనిపోయిన, వాలంటరీ*

(మిగతా భాగం పత్రికలో చదవండి)

# ఒప్పుకున్న చేప




**అక్వారియం మనిషికి హోదా – చేపకి కాదు! – వసుంధర**

'పోస్ట్' అనే కేక వినబడగానే అనంతరామయ్యగారు హాల్లోకి వెళ్లారు. అక్కడ కిటికీలోంచి కింద పడి ఉన్న 'ఇన్‌లాండ్ లెటర్'ని తీసుకున్నారు. పడ కుర్చీలో కూర్చుని సావకాశంగా ఉత్తరం తెరిచారు.

రెండు గ్లాసులతో కాఫీ పట్టుకుని సుభద్రమ్మ వచ్చింది.

పక్కనున్న కుర్చీలో కూర్చుంటూ, ''ఎక్కడనుంచండీ ఉత్తరం'' అంది, ఆయనకు ఓ గ్లాసు అందిస్తూ.

"అబ్బాయి దగ్గరి నుంచి" అంటూ ఉత్తరం చదవటం మొదలు పెట్టారు.

చదవటం పూర్తయేదాకా ఓపిగ్గా నిరీక్షించిన సుభద్రమ్మ, "అందరూ క్షేమ మేనా, ఏం రాశాడు?" అనడిగింది.

"ఆ, అందరూ క్షేమమే. ఏముంది, పాత పాటే, మీరిద్దరు ఒంటరిగా అక్కడుం డటమెందుకు, ఇక్కడ కొచ్చేయండి అని రాశాడు" అన్నారాయన.

"అదేమాట నేనెప్పట్నుంచో చెబు తున్నాను కదండీ – పాపం వాడు ప్రతి ఉత్తరంలో ఇదే మాట వ్రాస్తున్నాడు, వచ్చినప్పుడల్లా ఇదేమాట చెప్తుతున్నాడు. అయినా ఒంటరి పక్షుల్లా మనిద్దరం ఇక్కడ ఎందుకండి? అక్కడికి వెళ్ళిపోతే హాయిగా అందరం కలిసి ఉండొచ్చు. మనవరాలితో సరదాగా గడపొచ్చు. నా కొడుక్కు ఇష్టమైన వన్నీ నా చేత్తో చేసిపెట్టుకుంటాను. మనవరాలు ఏది కావాలంటే అది చేసి పెడతాను. అయినా అక్కడికెళ్లేందుకు మీకున్న అభ్యంతరం ఏమిటి చెప్పండి" అంటూ కొంచెం నిలదీస్తున్నట్లు అడిగింది.

కొడుకు దగ్గరినుంచి ఉత్తరం వచ్చిన ప్రతిసారీ ఇదే భాగోతం. ఆమె వెడదామనటం, ఏదో చెప్పి ఆయన నాన్చెయ్యటం.

ఈ మాటు అలా ఊరుకోదలచు కోలేదు ఆమె.

భార్య కంఠంలోని తీవ్రతను పసి గట్టాడు ఆయన.

అనంతరామయ్యగారు లోకం తెలిసిన మనిషి. నచ్చచెప్పే ధోరణిలో మాట్లాడారు.

"నీకు లోకం పోకడ తెలియదు సుభద్రా! వాళ్ల పద్ధతులు వేరుగా ఉంటాయి. మన పద్ధతులు వాళ్లకు నచ్చకపోవచ్చు. అయినా మనకిప్పుడు లోటేవిటి? ఇద్దరం హాయిగా కాలక్షేపం చేస్తున్నాం. సాయం త్రంవూట ఏ గుడికో, గోవురానికో వెళ్లివస్తున్నాం. రిటైరైపోయి ఇంట్లో ఉన్నందున రోజంతా నీకు తోడుగా ఉంటున్నాను. పిల్లాడు దూరంగా ఉన్నాడు అన్న మాట తప్పించి మనకిక్కడ లోటే ముంది?" అన్నారు.

"అదేనండి నా బాధ, ఒక్క కొడుకు, వాణ్ణొదులుకుని దూరంగా ఉండవలసిన కర్మేమిటండి మనకు? ఈసారి మీరేం చెప్పినా నేను వినదల్చుకోలేదు. మూటా ముల్లే సర్దుకుని వాడి దగ్గర కెళ్లిపోవలసిందే" అంది.

ఆయనకీ అర్థమైంది, ఈసారి తాను నచ్చచెప్పలేనని. కొంచెం సేపు మౌనంగా ఉండి అన్నారు.

"పోనీ ఓ పని చేద్దాం. మూటా ముల్లే సర్దుకుని ఏకంగా వెళ్లిపోయే దానికన్న వెళ్లి కొన్నాళ్లుండి వద్దాం. కావలిస్తే మళ్లీ వచ్చి ఇక్కడ ఖాళీ చేసేసి వెళ్లిపోవచ్చు"

ఆ మాత్రం దానికైనా ఒప్పుకున్నం దుకు సుభద్ర ఎంతో సంతోషించింది.

వెంటనే వంచాంగం తీసుకు వచ్చింది ప్రయాణానికి మంచిరోజు చూసుకుందుకు.

ఓ మంచిరోజు చూసుకుని ప్రయా ణమై అనంతరామయ్య దంపతులు ఢిల్లీ చేరారు. కొడుకు, కృష్ణ స్టేషనుకు కారేసు కుని వచ్చి ఇంటికి తీసుకెళ్లాడు.

అంతకుముందు సుభద్ర ఢిల్లీ ఎప్పుడూ రాలేదు. విశాలమైన ఆ నగర వీధులు, వాటి మీద వెళ్లే వాహనాలను ఆశ్చర్యంగా చూసింది. ఇంక కొడుకు ఇల్లు సరేసరి. పెద్ద కాంపౌండ్, గేటు దగ్గర కాపలావాడు. తాము వస్తున్న కారును చూడగానే గేటు తెరవటం – ఇవన్నీ ఆమెకు కొత్తగా ఉన్నాయి. అయినా సంతోషం

మ. రుక్మిణీగోపాల్

(మిగతా భాగం పత్రికలో చదవండి)

# క్షుద్రమేహం

**"జాతి, మత,** కుల వివక్షలూ – ధనిక, పేద వర్గ స్థాయీ విభేదాలూ ఎన్నెన్నో వాదాలకి దారితీశాయి. విడివిడిగాకాని, ఏకీకృతంగా కాని వీటన్నింటిలో లింగ వివక్ష ఓ ప్రత్యేక వాదాన్ని స్థిరపర్చింది. ఈ విషయాలకి సంబంధించి దేశంలో ఏ మూల, ఎలాంటి సంఘటన జరిగినా పత్రికలు కోడై కూస్తాయి. రచయితలూ, రచయిత్రులూ ఖడ్గాల్లాంటి కలాలతో వెంటనే స్పందించి రక్తాక్షరాల్ని వెదజల్లుతారు. అతి ఎక్కువగా ఉన్నా, అతి తక్కువగా ఉన్నా ప్రపంచ జనాభాని పట్టుకొని పీడిస్తున్న భయానకమైన రుగ్మతని గురించి సాహిత్యకారులెవరూ పట్టించుకోవటల్లేదు!" అన్నాడు మురళీకృష్ణ వేసవి సాయంకాలంలో విరిసిన మల్లెల సువాసనలతో అతని మాటలు వెదజల్లిన విస్కీ గుబాళింపులు కలిసిపోయాయి.

"డబ్బెక్కువగా ఉంటే అజీర్తి, లేకపోతే ఆకలి! యిదేగా అందర్నీ పట్టుకొని పీడిస్తున్న సమస్య?" అన్నాడు సాయికృష్ణ. అతని ముందున్న రమ్ గ్లాసుల్లో మంచు ముక్కలు నెమ్మదిగా కరుగుతున్నాయి.

"రుగ్మత అనేది ప్రత్యేకించి శరీరారోగ్యానికి సంబంధించినది. సమస్య అనేది ఓ పరిస్థితికి సంబంధించినది. ప్రపంచ జనాభాలో దరిదాపుగా ముప్పై శాతానికి మించి క్షౌద్రమేహానికి గురౌతున్నారు. పుట్టకురుపు గురించీ, ఖరీదైన వైద్యం చేయించుకోలేక మృత్యువాత పడే ఎందరో వ్యక్తుల దయనీయమైన గాథల్ని చాలామందే రాసినా, చల్లచల్లగా తియ్యతియ్యగా కొరికి చంపే పిశాచిని గురించి ఎవరూ కథలు రాయలేదు!" అన్నాడు మురళీకృష్ణ.

"క్షౌద్రమేహమా? ఎప్పుడూ పేరు వినలేదే!?" ఆశ్చర్యంగా అడిగాడు సాయికృష్ణ.

"అదేనోయ్, మధుమేహం! తెలిసేలా చెప్పాలంటే చక్కెర వ్యాధి. మన పూర్వీకులు దాన్ని క్షౌద్రమేహమని రోగం యొక్క క్షుద్రతని తెలియజేసేలా నామకరణం చేశారు!" అన్నాడు బాలకృష్ణ.

"చక్కెర వ్యాధిని గురించి చాలా వ్యాసాలే చాలా చాలా పత్రికల్లో వచ్చాయి. అన్ని భాషల్లోనూ విరివిగా పుస్తకాలూ వచ్చాయి. వ్యాసం కూడా సాహిత్యరూపమే కనక, మధుమేహ సాహిత్యానికి కొదవ లేదనుకొంటాను" అన్నాడు సాయికృష్ణ.

"శాస్త్ర విజ్ఞానం సాహిత్యంగా పరిగణింపబడదు. ఎందుకంటే ఈ విషయాన్నే తీసుకొంటే–"

జీర్ణ వ్యవస్థ చాలా సంక్లిష్టమైనది. మనమేరకమైన తిండి తిన్నా, అది వివిధాలైన చక్కెరలుగా మారి రక్తంలో కలుస్తాయి. రక్తప్రసరణ ద్వారా ఈ చక్కర శరీర కణాలకి లభ్యంకాగా అవి శక్తిని పుంజుకొంటాయి. ఈ ప్రక్రియని క్లోమగ్రంధి ఉత్పత్తిచేసే క్లోమరసం (మధురసం – యిన్సులిన్) నియంత్రణలో ఉంచుతుంది. క్లోమరసం ఉత్పత్తి లేకపోయినా, లేక సరిగా లేకపోయినా రక్తంలో చక్కెర శాతం పెరిగి దేహం యిబ్బందులకు గురౌతుంది. చక్కెర అధికంగా ఉన్న రక్తప్రసరణకి గుండె అధిక శ్రమకి లోనవుతుంది. శరీరకణాలకి శక్తి అందని కారణంగా అలసటగా ఉంటుంది. దాహం వేస్తుంది. అతి మూత్రానికి దారి తీస్తుంది. బరువు తగ్గుతుంది. కండరాలు తీవుగా ఉండి సన్నగా సలుపుతాయి. కొండొకచో దృష్టి మాంద్యం కలుగుతుంది. మూత్రపిండాలు దెబ్బతినొచ్చు. చక్కెరతో బాటు రక్తంలో కొవ్వులు కూడా ఉంటే గుండెపోటుకి దారితీస్తుంది. ఒక్కొప్పుడు కంటితెరలో ఉన్న రక్తనాళాలు వగిలి అంధత్వం ప్రాప్తిస్తుంది. చక్కెర అతిగా ఉన్నా, లేక అతి తక్కువగా ఉన్నా స్పృహ కోల్పోవడం జరుగుతుంది. హద్దులు మీరిన చక్కెర ఉన్నప్పుడు మూత్రం ద్వారా కొంత చక్కెర పోతుంది. (చక్కెర మూత్రం పోసిన చోట చీమలు చేరుతాయి). ఒక విచిత్రమేమిటంటే మెదడు కణాలు మట్టుకు మధురసం సహాయం లేకుండానే రక్తంలోని చక్కెర్లను అవసరం మేరకు గ్రహించగలవు.

పిండిపదార్థాలు – అంటే వరి అన్నం, గోధుమ అన్నం లేదా చపాతీలు, బంగాళా దుంపలు, పళ్ళు, మధుభక్ష్యాలూ – రక్తంలో చక్కెర శాతాన్ని పెంచుతాయి. ఒకేసారి సుష్టుగా భోజనం లాగించే బదులు పలుమారులు బహు పరిమితంగా ఆహార సేవన చేస్తే ఈ రుగ్మత అదుపులో ఉంటుంది.

క్లోమరసం ఉత్పత్తిలేనివారికి క్లోమరసం సూది మందు అవసరమౌతుంది. ఉత్పత్తి సరిగా లేకపోయినప్పుడు కాస్త ఆహార నియమాల వల్లా, వ్యాయామం ద్వారా, ఔషధ సేవన వల్లా మధుమేహాన్ని అదుపులో ఉంచుకోవచ్చు. చూత, సీతారామా, కదళీ ఫలాల్ని దూరంగా ఉంచాలి. నేరేడు, జామ ఫలాలు, తొనలతో సహా తింటే నారింజలు మంచివి.

ఔషధ సేవన గావించి, ఆహారం తీసుకోక అధికంగా శ్రమిస్తే, రక్తంలో చక్కెరలు తక్కువై, మెదడుకు అవి సరిగా అందక ధోరణిలో మార్పు వస్తుంది. మాటలో, నడకలో, దృష్టిలో తడబాటు సంభవిస్తుంది. చెమటలు పడ్తాయి. స్పృహ తప్పుతుంది. యిటువంటి విపరీత పరిస్థితులకు లోనయినప్పుడు రక్తంలో వేగంగా చేరే చక్కెరలున్న మధుర పానీయాలు పట్టించడం అవసరమౌతుంది.

ఎక్స్‌ప్రెస్

*(మిగతా భాగం పత్రికలో చదవండి)*

## కథాపీఠం

# మృగతృష్ణ

*మృగతృష్ణ భ్రమ అయ్యేది - ఆ మృగం మనిషి అయినప్పుడే!*
*- వసుంధర*

అతడు నడుస్తున్నాడు.

వేల స్వప్నాలు వెంబడిస్తుంటే మూర్తీభవించిన 'నైరాశ్యం'లా నడుస్తున్నాడు.

అతని చూపులు ఎదురుగానున్న వస్తువుల్నీ, వాహనాల్నీ ఒరుసుకుపోతుంటే ముద్దజేసిన 'అశాంతి'లా నడుస్తున్నాడు.

ఎదురుగా ఓ పెద్ద అద్దాల భవంతి. దాని ముందాగి అద్దాల్లోకి తొంగి చూశాడు. తన ప్రతిబింబం కనిపించింది. తల పైకెత్తి చూశాడు. మెడ వెనుక భాగం వీపుకి తగిలేంత వంగింది. ఎక్కడికో మేఘాల్లోకి దూసుకుపోతున్నట్టుందా కాంక్రీటు మొక్క.

ఒకచోట పనిచేస్తున్నా ఒకరినొకరు పరిచయమే లేనట్టు హడావిడిగా తిరుగుతున్నారు ఆ భవంతిలో పనిచేసే ఉద్యోగులు. అవును మరి, పరిచయమెలా ఉంటుంది? అన్ని అంతస్తుల్లో ఎవరే అంతస్తులో పనిచేస్తున్నారో ఈ గుండె అంతస్తుల్లో నమోదయ్యేదెలా?

మళ్ళీ నడక మొదలైంది.

క్రమేపీ చుట్టూ ఉన్న భవనాలన్నీ చిన్నవి కాసాగాయి. లేదు....లేదు....అతనే పెరగసాగాడు - ఆంజనేయుడిలా! పెరుగుతున్నాడు.... భవనాలు చిన్నవిగా, ఇంకా చిన్నవిగా అవుతున్నాయి. నడక సాగుతోంది. ఒక్కో భవంతి మీద ఒక్కో అడుగు వేసుకుంటూ సాగిపోతున్నాడతను.

అద్దంలో అతని ప్రతిబింబమేం ఖర్మ! ఆ భవన సమూహావేం అతని పాదాక్రాంతమైంది. నడక ఇంకా సాగుతోంది. ఉన్నట్టుండి ఓ మబ్బు తునక ముఖానికడ్డమొచ్చింది.

'హుఁ...సిగరెట్ వాసన....'

'ఠంగ్'మని తల గుద్దుకుంది ...ఎదురుగానున్న ఎలక్ట్రిక్ స్తంభానికి. సిగరెట్ పొగ వదిలిన వ్యక్తి తనకేమీ పట్టనట్టు వెళ్ళిపోతున్నాడు.

చుట్టూ అవే ఎత్తయిన భవనాలు.

ఒక వేడి నిట్టూర్పు విడిచి మళ్ళీ నడక సాగించాడతడు.

ఒక పుస్తకాల దుకాణం కనిపించిందతనికి. అందులోకి నడిచాడు. రకరకాల వాసనలు...ఫిక్షన్, నాన్ ఫిక్షన్, కవిత్వము, సాహిత్యము, జానపదము, పురాణము, చరిత్ర, రాజకీయాలు, వివిధ 'వాద'ములు...అన్నింటి కలగాపులగమైన కమ్మని వాసన...

ఓ ర్యాక్ ముందాగి ఒక పుస్తకం తీసి చూడసాగాడు. క్రమంగా అక్షరాలన్నీ చలనం వచ్చి కదలసాగాయి. ఒకటి కాదు, రెండు కాదు...వేల, లక్షల కోట్ల అక్షరాలు ...తనచుట్టూ గాల్లో తేలుతూ ఎగురుతున్నాయ్. క్రమంగా అతని శరీరంలో కూడా ఏదో మార్పు సంభవిస్తోంది. రెక్కలు మొలవసాగాయతనికి. రెక్కల నిండా ఈకలకి బదులుగా పుటలు. ఎన్నెన్నో పుటలు. క్రమంగా ఎగరసాగాడతను. ఎటు చూసినా అక్షరాలు. ఎన్నెన్నో తెలిసిన, తెలియని భాషల అక్షరాలు. ఎగురుతున్నప్పుడు రెక్కల పుటలు చేస్తున్న ధ్వని ఒక అమర సంగీతాన్ని వింటున్న అనుభూతిని కలుగజేస్తోందతనికి. నిమీలిత నయనాలతో ఆ అక్షర ప్రపంచంలో తేలిపోతున్నాడతను.

'ధబ్' మన్న చప్పుడుకి ఎదురుగా చూస్తే కిందవడ్డ పుస్తకాల దొంతర కనిపించింది. చేతిలోని పుస్తకం గాలికి రెపరెప లాడుతోంది. వెనక అట్టమీద వెల చూశాడు. పుస్తకం తెరిచి మళ్ళీ అక్షరాలకేసి చూశాడు. అక్షరాలన్నీ అలిగినట్టు కదల్లేదు, మెదల్లేదు. కనీసం అతని వైపు చూడనైనా చూళ్ళేదు.

మరో వేడి నిట్టూర్పు! అక్షరాలకి వీడ్కోలు చెప్పి చరచరా వీధిలోకి

*(మిగతా భాగం పత్రికలో చదవండి*

## మల్లారెడ్డి మురళీమోహన్

## చందాదారులు కండి!
## కొంత సొమ్ము ఆదా చెయ్యండి!

**స్వదేశీ చందా వివరాలు :**

12 సంచికలకు :: రు. 270 మాత్రమే!
(రు. 30 ఆదా!)
24 సంచికలకు :: రు. 510 మాత్రమే!
(రు. 90 ఆదా!)
36 సంచికలకు :: రు. 765 మాత్రమే!
(రు. 135 ఆదా!)
48 సంచికలకు :: రు. 1020 మాత్రమే!
(రు. 180 ఆదా!)
60 సంచికలకు :: రు. 1275 మాత్రమే!
(రు. 225 ఆదా!)
100 సంచికలకు :: రు. 2100 మాత్రమే!
(రు. 400 ఆదా!)
జీవిత చందా : రు. 6000 మాత్రమే!

**విదేశీ చందా వివరాలు:**

**సర్ఫేస్ మెయిల్ ద్వారా**
12 సంచికలకు - US $ 66 (US $ 18 ఆదా!)
60 సంచికలకు - US $ 330 (US $ 90 ఆదా!)
జీవిత చందా - US $ 400

**ఎయిర్ మెయిల్ ద్వారా**
12 సంచికలకు - US $ 105 (US $ 18 ఆదా!)
60 సంచికలకు - US $ 368 (US $ 90 ఆదా!)
జీవిత చందా - US $ 450

గమనిక : విదేశీ చందాదారులు తమ చందాను రూపాయలలో కూడా చెల్లించవచ్చును.

**మీ ఊళ్ళో**
**రచన ఇంటింటిపత్రిక**
**దొరకడం లేదా?**
**తరణోపాయం?**
**చందాదారులుగా**
**చేరడమే!**

## చందా కూపను
**(కొత్త / బహుమతి / పొడిగింపు చందా)**

పేరు :..........................................................................................
పత్రిక పంపవలసిన
పూర్తి చిరునామా :
.........................................................................
.........................................................................................................
.........................................................................................................
.........................................................................................................

ఫోన్ నెం. : పిన్ ☐☐☐☐☐☐

Sub. Code No. ☐☐☐☐

Amount Rs..................................................................

D.D/Cheque/M.O. No : ......................... Date.................

To be drawn in favour of "**RACHANA**" payable at **HYDERABAD.** For outstation cheques please add Rs.**50/-** (for amounts upto Rs.1000/-) and Rs.**65/-** (for amounts above Rs.1000/-) towards Bank collection charges.

Receipt No. :

Date : Siganture

రచన ఇంటింటిపత్రిక 199
1-9-286/2/P,
విద్యానగర్,
హైదరాబాద్ - 500 044

Your e-mail ID : ................................................................

**మీ ఊళ్ళో**
**రచన ఇంటింటిపత్రిక**
**దొరకడం లేదా?**
**తరణోపాయం?**
**చందాదారులుగా**
**చేరడమే!**

Owned, Edited, Printed and Published by Y.V.S.R.S. Sai :: Phones : 2707 1500 (0) 2707 7599 (R)
Corporate Office Address : 1-9-286/2/P, Vidyanagar, Hyderabad - 500 044.
Printed at Charita Impressions, 1-9-1126/B, Azamabad, Hyderabad - 500 020.

# పుస్తక ప్రియులకు మహదవకాశం

| | కథా సంపుటాలు - సంకలనాలు | రచయిత | | అసలు ధర | తగ్గింపు ధర |
|---|---|---|---|---|---|
| 1. | రసికరాజ తగువారము కామా? | వసుంధర | . . . | రు. 72-00 | రు. 60-00 |
| 2. | నేనూ-చీకటి (నవల) | కాశీభట్ల వేణుగోపాల్ | . . . | రు. 40-00 | రు. 30-00 |
| 3. | కాశీభట్ల వేణుగోపాల్ కథలు | కాశీభట్ల వేణుగోపాల్ | . . . | రు. 50-00 | రు. 40-00 |
| 4. | కథామహల్ - 2001 | 20 మంది రచయితలు | . . . | రు. 80-00 | రు. 70-00 |
| 5. | బ్రెయిన్ డ్రెయిన్ (అను) అమెరికా మజిలీ కథలు | కవన శర్మ | . . . | రు. 75-00 | రు. 60-00 |
| 6. | కథామహల్ - 2002 | 38 మంది రచయితలు | . . . | రు. 116-00 | రు. 95-00 |
| 7. | 'రచన' కార్టూన్లు | 79 మంది కార్టూనిస్టులు | . . . | రు. 40-00 | రు. 30-00 |
| 8. | దిగంతం *(నవల)* | కాశీభట్ల వేణుగోపాల్ | . . . | రు. 40-00 | రు. 30-00 |
| 9. | మంచుపూవు *(నవల)* | కాశీభట్ల వేణుగోపాల్ | . . . | రు. 40-00 | రు. 30-00 |
| 10. | చిరునవ్వు వెల ఎంత? *(హాస్య కథలు)* | వసుంధర | . . . | రు. 150-00 | రు. 130-00 |
| 11. | గణిత విశారద *(చిన్నపిల్లల నవల)* | అవసరాల రామకృష్ణారావు | . . . | రు. 40-00 | రు. 30-00 |
| 12. | హంసగీతం *(చారిత్రాత్మక నవల)* | వివినమూర్తి | . . . | రు. 100-00 | రు. 80-00 |
| 13. | ఈతరం స్త్రీ *(నవల)* | అర్నాద్ | . . . | రు. 80-00 | రు. 70-00 |
| 14. | కథావాహిని - 2003 | 32 మంది రచయితలు | . . . | రు. 100-00 | రు. 80-00 |
| 15. | తపన *(నవల) (రెండవ ముద్రణ)* | కాశీభట్ల వేణుగోపాల్ | . . . | రు. 60-00 | రు. 50-00 |
| 16. | బంగారు రోజులు *(నవల)* | కవనశర్మ | . . . | రు. 40-00 | రు. 30-00 |
| 17. | నివేదన *(కావ్యం) (రెండవ ముద్రణ)* | రవీంద్రనాథ్ ఠాగూర్ | . . . | రు. 30-00 | రు. 25-00 |
| 18. | ఇరాక్ డైరీ | కవనశర్మ | . . . | రు. 40-00 | రు. 30-00 |
| 19. | శ్రీరాముని దయచేతను.. *(నవల)* | వసుంధర | . . . | రు. 100-00 | రు. 80-00 |
| 20. | కథావాహిని - 2004 | 34 మంది రచయితలు | . . . | రు. 100-00 | రు. 80-00 |
| 21. | పసిడి మనసులు | జి. జానకీశాస్త్రి | . . . | రు. 50-00 | రు. 40-00 |
| 22. | వెన్నెల కురిసిన రాత్రి | అక్కినపల్లి సుబ్బారావు | . . . | రు. 80-00 | రు. 70-00 |
| 23. | కథ కంచికి.... | ఎం.ఎస్. ప్రకాశరావు | . . . | రు. 50-00 | రు. 40-00 |
| 24. | కలకాలం నిలిచేది | తటవర్తి రామచంద్రరావు | . . . | రు. 150-00 | రు. 130-00 |
| 25. | కథావాహిని - 2005 | 30 మంది రచయితలు | . . . | రు. 100-00 | రు. 80-00 |
| 26. | అర్థానుస్వారం | ఎన్. తారక రామారావు | . . . | రు. 150-00 | రు. 130-00 |
| 27. | 'రచన' అనువాద కథలు | 30 మంది రచయితలు | . . . | రు. 150-00 | రు. 130-00 |
| 28. | 'రచన' అనువాద నవలలు | ముగ్గురు రచయితలు | . . . | రు. 150-00 | రు. 130-00 |
| 29. | సాలెగూడు www.utopia.com *(నవల)* | డా॥ చిత్తర్వు మధు | . . . | రు. 50-00 | రు. 40-00 |
| 30. | రమణీయం | అనామకుడు | . . . | రు. 50-00 | రు. 40-00 |
| 31. | కథావాహిని - 2006 | 27 మంది రచయితలు | . . . | రు. 100-00 | రు. 80-00 |
| 32. | కథాప్రహేళిక కథలు | వివిన మూర్తి | . . . | రు. 100-00 | రు. 80-00 |
| 33. | ఔనా...! | డా॥ చిత్తర్వు మధు | . . . | రు. 80-00 | రు. 70-00 |
| 34. | చంద్ర కార్టూన్లు | చంద్ర | . . . | రు. 120-00 | రు. 100-00 |
| 35. | విలువల వెల ఎంత? | ఎలక్ట్రాన్ | . . . | రు. 150-00 | రు. 130-00 |
| 36. | ఐసిసియు (నవల) | డా॥ చిత్తర్వు మధు | . . . | రు. 100-00 | రు. 80-00 |
| 37. | శీలమా అది ఏమి? | అనామకుడు | . . . | రు. 100-00 | రు. 80-00 |
| 38. | ఘోష | కాశీభట్ల వేణుగోపాల్ | . . . | రు. 50-00 | రు. 40-00 |
| 39. | శంఖారావం | తురగా జయశ్యామల | . . . | రు. 80-00 | రు. 70-00 |
| 40. | తెలుగు నాటక సాహిత్య-హాస్యరస పోషణ | ఎన్. తారక రామారావు | . . . | రు. 150-00 | రు. 130-00 |
| 41. | నాకూ విశ్రాంతి కావాలి! | వి. రామలక్ష్మి | . . . | రు. 100-00 | రు. 80-00 |
| 42. | మీరు దొంగ కాదా మాస్టారూ! | కనుమూరి (కోడూరి) పద్మిని | . . . | రు. 50-00 | రు. 40-00 |
| 43. | బై...బై... పోలోనియా! (నవల) | డా॥ చిత్తర్వు మధు | . . . | రు. 130-00 | రు. 110-00 |
| 44. | కథావాహిని - 2007 | 26 మంది రచయితలు | . . . | రు. 130-00 | రు. 110-00 |
| 45. | సైన్సు నడిచిన బాట *(విజ్ఞాన వ్యాసావళి)* | కవన శర్మ | . . . | రు. 50-00 | రు. 40-00 |
| 46. | కథావాహిని - 2008 | 24 మంది రచయితలు | . . . | రు. 130-00 | రు. 110-00 |
| 47. | అందేవ్ కథలు | అందే గోపాలకృష్ణమూర్తి | . . . | రు. 150-00 | రు. 130-00 |
| 48. | శ్రీసుభా కథలు | శ్రీసుభా | . . . | రు. 150-00 | రు. 130-00 |
| 49. | కథావాహిని - 2009 | 36 మంది రచయితలు | . . . | రు. 150-00 | రు. 130-00 |

A SERVICE ORIENTED INSTITUTION ADMINISTRATED BY Y.V.S.R.S. SAI

మీకు కావలసిన పుస్తకాలను ఉదహరిస్తూ, వాటి ఖరీదుకు సరిపడా సొమ్మును ఎమ్.ఓ/డిమాండ్ డ్రాఫ్ట్ ద్వారా పంపితే, ఖర్చులు భరించి పోస్టులో కోరిన పుస్తకాలు పంపబడగలవు. రిజిస్టర్డు పోస్టులో పొందగోరిన వారు ప్రతి ఒక్క ఆర్డరుకు రూ. 17/- అదనంగా పంపాలి. **V.P.P.** పద్ధతి లేదు. DD to be drawn in favour of "VAHINI BOOK TRUST" payable at "Hyderabad".

వాహిని బుక్ ట్రస్ట్

1.9.286/3 విద్యానగర్, హైదరాబాద్ 500044